# SAMPLE QUESTION PAPER (2017-18)

## for the Board Exams March / April - 2018

## తెలుగు

## TELUGU

**Class: XII** | **(Code:107)** | **Marks: 100** | **Time : 3Hrs**

### విభాగం - ఎ

**1)(అ) ఈ క్రింది వానిలో ఒక దానికి గణవిభజన చేసి పద్య లక్షణాలతో సమన్వయం చేయండి.**

**1×5=5**

i) చోద్యం బయ్యెడి నింతకాల మరిగెన్ శోధించి యేమేనిసం

ii) చదివించిరి నను గురువులు,
చదివితి ధర్మార్థ ముఖ్య శాస్త్రంబులునే

**(ఆ) క్రింది వానిలో రెండింటికి అలంకారాలను గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.**

**2×5=10**

i) క్షణములో పురములను భస్మీ భూతము చేసిన సాక్షాత్తు ఈశ్వరుడు ఈమహారాజే కదా!

ii) తాటి యంత విల్లు ధరియించినాడవు

iii) ఓ కృష్ణా! నీ కీర్తి రాజహంసవలె ఆకాశగంగలో ఓలలాడుచున్నది.

**2) ఈ క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగులోనికి అనువదించండి. 1×7=7**

Here is a story about a reed and an oak tree, which tells us not to rely on streangth. A reed, got into an argument with an oak tree. The oak tree bosted about its own strength, claiming that it could stand firm even against the strongest wind. Not satisfied with this, She criticized the reed for being weak, since it swayed even in the lightest breeze. Just then, the wind began to blow very fiercely. The oka tree was uprooted and toppled over, while the reed was left bent but unharmed.

### విభాగం - బి

**3) క్రింది గద్యాంశం చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు వ్రాయుము. 5×2=10**

మానవుల నిజమైన అభివృద్ధికి మనో వికాసానికి కొల సూచికలు నైతిక విలువలు ఇవి వ్యక్తుల శ్రేయస్సుతో పాటు దేశసంస్కృతి సంపదకు, మహోన్నతమైన గుణసంపదకు ఆలవాలంగా నిలుస్తాయి. జీవితంలో ఏది సాధించాలన్నా నిర్మలమైన మనస్సు అత్యంత ముఖ్యం. అందుకు తగినరీతిలో నైతిక

జీవనం గడపడం ఎంతో అవసరం. ప్రపంచంలోని అన్ని మతాలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను నీతి సూత్రాలనే ప్రవచిస్తున్నవి. సత్యనిష్టతతో జీవించడం, సర్వభూతముల పట్ల దయ కలిగి ఉండటం. సత్య కర్మలను ఆచరించడం అనగా తల్లిదండ్రుల యందు ఆదరణ, గురువు మొ॥ పెద్దల యందు గౌరవం పిల్లల యందు వాత్సల్యం, ఇరుగు పోరుగు వారియందు నిర్మలమైన ప్రేమ నిర్భాగ్యుల అసహాయుల యందు సేవాభావం మొదలైనవన్నీ నైతిక గుణాలే

ఇతిహాసకాలంలో బుద్ధుడు, ఆధునికి కాలంలో రామకృష్ణ పరమహంస, వివేకానందుడు, గాంధీజీ, మదర్ థెరిస్సా మొదలగువారు మహోన్నతమైన కీర్తి పొందడానికి చారిత్రిక వ్యక్తులుగానిలవడానికి వారు ఆచరించిన నైతిక జీవనమే ప్రబల కారణం.

సత్రృవర్తనతో సమాజ శ్రేయస్సుకై కృషి చేసే వ్యక్తిత్వా సముపార్జనకు ప్రతీభారతీయుని ప్రాధమిక బాధ్యత వీటిని విద్యార్థి దశలోనే అలవరచుకోవడం సర్వశ్రేయస్కరం. అప్పుడే సమర్ధ సమగ్రత భారతీయతకు ప్రతీకగానిలుస్తుంది.

**ప్రశ్నలు:-**

i) ఏది సర్వ శ్రేయస్కరం

ii) ఏవి ఆలవాలంగా నిలుస్తాయి?

iii) నైతిక గుణాలేవి?

iv) గాంధీ మొదలైనవారు ఎట్లు మహోన్నత కీర్తి పొందగలిగిరి

v) మనం ఎందుకు నైతిక జీవనం గడపాలి.

**విభాగం - సి**

**4) ఈ క్రింది విషయాలలో ఏదైనా ఒకదానిని గూర్చి రెండు వందల పదాల్లో వ్యాసం వ్రాయుము. 1×10=10**

i) పల్లెలే దేశానికి వెన్నుముకలు - చర్చించుము.

ii) స్వదేశ చదువు - విదేశ వృత్తి ఎంత వరకు సమంజసం వివరింపుము.

iii) వన్య ప్రాణి రక్షణ

iv) అంతరిక్ష పరీక్షలు - ప్రయోగాలలో భారతదేశ ప్రగతి.

**విభాగం - డి**

**5) క్రింది వానిలో ఒక దానికి అర్ధ సదర్భాన్ని వివరించుము. 1×4=4**

i) అన్యాయాన్నీ, అక్రమాన్నీ సహించడం అతని తత్వానికీ విరుద్ధం.

ii) అవివూరికే నేర్చుకుంటే వచ్చే విర్యలు కావు.

**6)** **క్రింది వానిలో రెండింటికి సమాధానములు వ్రాయుము.** **2×5=10**

i) కులపతిగా బాపిరాజు దొడ్డ మనసును చిత్రించుము.

ii) డిక్టేటర్ చిత్రంలోని అంత్యోప న్యాసం సారాంశం ఏమిటి?

iii) గోలకొండ పట్టణంలో వర్తక వాణిజ్య విశేషాలు తెలుపుము.

**7)** **క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు వ్రాయుము.** **1×8=8**

i) 'కనువిప్పు' నాటిక సారాంశం ఏమిటి?

ii) 'పైపంట' నాటిక నామసార్థక్యం ఎట్టిది?

**8)** **క్రింది దానిలో ఒకదానికి పరిచయం గావించి అన్వయ క్రమంతో ప్రతిపదార్థం వ్రాసి తాత్పర్యాలను పేర్కొనుము.** **1×8=8**

i) ఈసును గోపము న్నది వహించి పులోనుజ వేఁడిమాటకై
గాసిలి మేన సొమ్ముడిపి కన్నులఁగ్రమ్మెడు నీటఁ జందనం
బో సరిలంగఁజేసి శిరమొయ్యన వంచి కపోల పాళిపైఁ
జే సమకొల్పి యొక్క యెడఁ జింతిలుచుండె దునంతలోపలన్

ii) ఏమో నా హృదయంబు నిన్నుఁ గని యిట్లే చాపమందాసమై
భీమా సన్నిధినుబ్బు చున్నయది నీ బాహాప్రతాపంబుని
స్సీమం బేనొక కొంత సేపిచటనుజ్జంభించి రాఁజననేయమా
నీమీఁద న్నిగుడింపుమా నిశితనానాక్రూర నారాచమున్

**9)** **క్రింది వానిలో ఒకదానికి అర్థసందర్భమును వివరింపుము.** **1×4=4**

i) ఏటికోయీ వెలవెల బోతావు
వెలుగులేని జీవిత మంటావా.

ii) జాలిగా సన్నని తుప్పర పడుతుందిగాని
జలజలా వర్షం కురవదు

**10)** **క్రింది వానిలో ఒకప్రశ్నకు జవాబు వ్రాయుము.** **1×8=8**

i) నగరజీవితాన్ని గురించి వర్షానికి గల అవగాహనను వివరించుము.

ii) కిరాతుడు అర్జునుని యుద్ధానికి ప్రేరేపించిన తీరు వివరించండి?

**11) క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయుము. 1×8=8**

i) నాటిక స్వరూప స్వభావాల్ని తెల్పి, నాటక స్థానాన్ని సామాజిక ప్రయోజనాన్ని నీకు తెలిసిన నాటకం ద్వారా విశదీకరించుము.

ii) శతక లక్షణాల్ని తెల్పి శతకకర్తాలు వివరించిన భక్తి మార్గాన్ని వివరించుము.

**12) క్రింది వానిలో రెండింటికి జవాబివ్వండి. 2×4=8**

i) పెద్దన వాని రచనా చాతుర్యాన్ని వివరించుము.

ii) శ్రీశ్రీ వారి రచనాశైలి సమాజ చైతన్యానికి ఉపకరించిన విధము తెలుపుము.

iii) తిరుపతి వెంకట కవులు రచనా శైలిని పేర్కొనండి.

* * *